## పాడిని పెంచుకుంటే గ్రామ స్థూల ఆదాయం పెరుగుతుంది

- జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ జిల్లా కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.వెంకటేష్ - షేక్షానుపల్లి గ్రామంలో కృత్రిమ గర్భాధారణతో పుట్టిన లేగ దూడల ప్రదర్శన - దూడలను బాగా పెంచిన పాడి రైతులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ



కార్యక్రమంలో మాట్లాడుతున్న డీఎల్‌డీఏ జిల్లా కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

వ్యవసాయానికి అనుబంధంగా పాడిను పెంచుకుంటే గ్రామ స్థూల ఆదాయం పెరుగుతుందని తద్వారా పాడిపరిశ్రమ అభివృద్ధి చెంది లాభపడతారని డీఎల్‌డీఏ జిల్లా కార్యనిర్వహణ అధికారి డాక్టర్ జి.వెంకటేష్ అన్నారు. మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో మంగళవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, రాష్ట్రీయ గోకుల్ మిషన్ సంయుక్తంగా కృత్రిమ



షేక్షానుపల్లి గ్రామంలో జరిగిన కృత్రిమ గర్భధారణ ద్వారా జన్మించిన లేగ దూడల ర్యాలీ

గర్భాధారణ ద్వారా జన్మించిన లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం పశు సంవర్ధకశాఖ డీడీ డాక్టర్ ఎస్.ఉమామహేశ్వర్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్, ఉరవకొండ పశు వైద్యశాల ఏడీ డాక్టర్ పెద్దన్న, నాగసముద్రం పశువైద్యశాల డాక్టర్ హరీష్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ జి.వెంకటేష్ మాట్లాడుతూ కృత్రిమ గర్భాధారణ ఇంజక్షన్ పశువులకు ఉచితంగా వేయడం జరుగుతుందని తద్వారా నూటికి 90శాతం కచ్చితంగా ఆడ దూడలే జన్మిస్తాయన్నారు. దీంతో పాల ఉత్పత్తి, రైతులు ఆదాయం పెరిగి లాభాలు పొందుతారన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మెన్ నరిశేటి విజయభాస్కర్ మాట్లాడుతూ పాడి పరిశ్రమను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోందని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కృత్రిమ గర్భాధారణతో పుట్టిన లేగ దూడలు ఎంతో ఆరోగ్యంగా ఉన్నాయని అవి పెరిగి పెద్దవైతే రైతుకు ఆదాయం రెట్టింపవుతుందన్నారు. కాగా లేగ దూడల ప్రదర్శనలో 39 మంది పాడి రైతులు 46 లేగ దూడలు పాల్గొనగా మొదటి ఐదు స్థానాల్లో నిలిచిన వాటికి ప్రోత్సాహక బహుమతులను అందించారు. అదేవిధంగా సంకరజాతి లక్షణాలున్న సంకర జాతి, దేశీవాలి, ముర్రా గేదె దూడలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. దూడల ఆరోగ్య పరిరక్షణకై వాటికి టానిక్‌లు, నట్టల నివారణ మందులు, మినరల్ మిక్షర్ ఉచితంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏహెచ్‌ఏలు, గోపాలమిత్రలు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ప్రత్యేక అధికారి పాలన ప్రారంభం

గుంతకల్లు, మార్చి 17 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పాలకవర్గం ఐదేళ్ల పదవీకాలం మంగళవారంతో ముగిసింది. దీంతో బుధవారం నుండి ప్రత్యేక అధికారి పాలన ప్రారంభం కానుంది. గత ఏడు రోజుల క్రితమే ప్రత్యేక అధికారులను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా స్పెషల్ గ్రేడ్ గుంతకల్లు మున్సిపాలిటీకి ఆర్డీవో శ్రీనివాస్‌ను ప్రత్యేక అధికారిగా నియమించింది. ఇకనుండి పట్టణ అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతి అంశం ప్రత్యేక అధికారి ఆమోదం పొందాల్సి ఉంటుంది. గడచిన ఐదేళ్లలో మెజారిటీ వార్డుల్లో అభివృద్ధి పనులు జరగలేదని పలు సమావేశాల్లో కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ప్రత్యేక అధికారి పాలన ఏ మేరకు ఉంటుందోనని కొంతమంది కౌన్సిలర్లు మాట్లాడుకుంటున్నారు.


## ఇనగలూరు-గాయత్రి కాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.7 కోట్లు

- ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అగళి, మార్చి 17 ప్రభాతవార్త

ప్రజల సమస్యలను తెలుసుకోవడానికి ద్విచక్ర వాహనంలో వెళ్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు గాయత్రి కాలనీ వాసులు చాలా రోజులుగా రోడ్డు అధ్వానంగా ఉందని రోడ్డు నిర్మించాలని గ్రామస్తులు విన్నవించుకోగా స్పందించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు రూ.2 కోట్లు రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించడంపై ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ఇనగలూరు, వడ్రహట్టి గ్రామాల్లో ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి వెళ్లిన ఎమ్మెల్యే దృష్టికి వర్షం వస్తే చెరువు కింద ఉన్న రోడ్డులో చాలా ఇబ్బందులు పడుతున్నామని, గుంతల మయంగా ఉందని రోడ్డు నిర్మించాలని విన్నవించుకోగా రూ.5కోట్లు మంజూరు చేయించడంపై ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కామరాజు, జిల్లా తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ శ్రీనివాస్ మూర్తి, జయరామ్, భూపేష్, కన్వీనర్ తిప్పేస్వామి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, గిరీష్, రాజన్న, మంజునాథ్, నందీష్, మల్లేష్, రెడ్డి, లింగరాజు, ఎంపిడిఓ గంగాధర్, హరీష్, చిదానంద, ఏఓ రాజేంద్ర, డిప్యూటీ ఎంపిడిఓ రెడ్డి ప్రకాష్, కార్యదర్శులు ఉన్నారు.

## రైతన్న మీకోసం అన్నదాత సుఖీభవ కార్యక్రమం



ఇంటింటా కరపత్రాలతో ప్రచారంలో టీడీపీ మండల నాయకులు

పరిగి మార్చి 17 (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు సవితమ్మ ఆదేశాల మేరకు పరిగి మండలం లో కొడిగెనహళ్లి పంచాయతీ సుబ్బరాయన పల్లి గ్రామంలో రైతన్న మీకోసం,అన్నదాత సుఖీభవ.కార్యక్రమంలో ఇంటింటి ప్రోగ్రాం లో సూపర్ సిక్స్ పథకాలు అందరికీ చేరాయా లేదా అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే రైతులకు ఏ సమయంలో ఏ పంటలు పండిస్తే దిగుబడి వస్తుంది అని ఏ ఓ రామకృష్ణ తెలియజేయడమైనది. అదేవిధంగా మండలం కన్వీనర్ ఎస్ ఎన్.గోవింద్ రెడ్డి గారు అన్నదాత సుఖీభవ ప్రతి ఒక్క రైతుకు అందించేలా చూడాలని ఇక్కడికి విచ్చేసిన అగ్రికల్చర్ అసిస్టెంట్ కి మరియు ఎ ఓ కి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి. స్టేట్ లైవ్ స్టాక్ డైరెక్టర్ వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమయ్య సర్పంచ్ బాలాజీ ఫైవ్ మాన్ కమిటీ సభ్యులు సోమప్ప మండల జనరల్ సెక్రెటరీ నాగరాజు జిల్లా తెలుగు యువత కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి నీటి సంఘం అధ్యక్షులు రఘు మాజీ ఎంపీటీసీ కిష్టప్ప పంచాయతీ అధ్యక్షులు. గంగాధర్ . నరేంద్ర, మండల నాయకులు. కార్యకర్తలు గ్రామస్థులు గ్రామ రైతులు క్లస్టర్ ఇంఛార్జ్ లు యూనిట్ ఇన్చార్జిలు బూత్ ఇంచార్జ్ లుపాల్గొనడం జరిగింది.

## రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

అగళి, మార్చి 17 ప్రభాతవార్త



రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

రాష్ట్ర ప్రభుత్వం రైతన్నల కోసం ప్రత్యేకంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. అందులో భాగంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు అగళి మండలంలోని వడ్రహట్టి, నందరాజనపల్లి గ్రామాల్లో రైతులతో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నదాత సుఖీభవ కింద సూపర్ సిక్స్ హామీలో భాగంగా పిఎం కిసాన్, ఈ రెండు కలిపి మూడు విడతల్లో ఒక్కో రైతుకు రూ.20వేలను ఖాతాల్లో జమా చేయించామని ఉగాది కానుకగా 3వ విడతను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారని వారు తెలిపారు. అగళి మండలంలో అన్నదాత సుఖీభవ పిఎం కిసాన్ కింద రూ.5747 మంది రైతు కుటుంబాలకు 3.24 కోట్లు రైతుల ఖాతాల్లో జమా చేయించినట్లు తెలిపారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోవాలని రైతులకు తెలిపారు. రైతుల కోసం ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు, నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మినారాయణ, జడ్పిటిసి ఉమేష్, శ్రీనివాస్ మూర్తి, కుమారస్వామి, తిప్పేస్వామి, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, మండల నాయకులు పాల్గొన్నారు.

## గుత్తి మున్సిపల్ పాలకవర్గానికి ఘన వీడ్కోలు



కౌన్సిలర్లను ఘనంగా సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త

గుత్తి మున్సిపాలిటీ పాలకవర్గానికి మంగళవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. స్థానిక కార్యాలయంలో చైర్‌పర్సన్ వన్నూరుబి అధ్యక్షతన ఆఖరి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ఉద్యోగ ఒత్తిడి రీత్యా ఎవరి పైనైనా నోరుజారి ఉంటే క్షమించాలన్నారు. చైర్‌పర్సన్ వన్నూరుబి, వైస్‌చైర్‌పర్సన్లు వరలక్ష్మియాదవ్, పద్మలతారెడ్డి, కౌన్సిలర్లు మాట్లాడుతూ తమకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కౌన్సిల్ హాల్‌లో వైకాపా తరఫున వారిని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైసిపి నేత మంజునాథరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రలోభాలకు గురి కాకుండా మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డికి అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, మాజీ కన్వీనర్ హుస్సేన్‌పీరా, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి రంగారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## త్రోబాల్ పోటీలలో యశోద విద్యార్థినిల ప్రతిభ

ధర్మవరంటౌన్ , మార్చి 17 ప్రభాతవార్త



త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థినిలను అభినందిస్తున్న యశోద పాఠశాల డైరెక్టర్లు, ప్రిన్సిపల్

తిరుపతిలోని విషిష్ట గురుకుల విద్యాలయంలో ఈనెల 13 నుంచి 15వతేదీ వరకు జరిగిన 17 సౌత్ జోన్ సీనియర్ నేషనల్ త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరచినట్టు యశోద పాఠశాల డైరెక్టర్లు రవీంద్ర, పృథ్వీలు పేర్కొన్నారు. పాఠశాలలో 9వతరగతి చదువుతున్న సాత్విక,హరిణిలు త్రోబాల్ పోటీలలో ప్రతిభ కనబరచి ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రాతినిత్యం వహించి మహిళల విభాగంలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారన్నారు. వీరిని మంగళవారం పాఠశాలలో డైరెక్టర్లతోపాటు ప్రిన్సిపల్ అనూప్, ఉపాధ్యాయులు అభినందించారు.

## పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయించుకోండి

బత్తలపల్లి, మార్చి 17 ప్రభాతవార్త



పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్న వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు

పాడి పశు పోషణపై ఆధారపడి జీవిస్తున్న రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుం డా ముందస్తుగా టీకాలు వేయించుకోవాలని పశు వైద్య సహాయ సంచాలకులు శ్రీనివాసులు,పశు వైద్యాధికారి గుర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన బత్తలపల్లిలోని పశు వైద్యశాలలో వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు సంయుక్తంగా చేపట్టిన జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాలలోని పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతుల ఇంటి దగ్గరకే వెళ్లి ఉచితంగా వేస్తున్నట్లు తెలిపారు.రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.ఈ వ్యాధి సోకినప్పుడు పశువులకు జ్వరం, నోటి లోపల భాగాలు,కాలిగిట్టల మధ్యలో గాయాలతో మేపు మేయలేక,నడవలేక బాగా నిరసించిపోతాయని,పొదుగు వాపు సోకుతుందని, వీటివల్ల రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందన్నారు.గాలికుంటు వ్యాధి సోకిన పశువులలో పాల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోతుందన్నారు.కావున రైతు సోదరులు తమ పశువులన్నింటికీ తప్పకుండా టీకాలు వేయించాలని పేర్కొన్నారు.పశుగ్రాస కొరత నివారణ కొరకు 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు సిఎస్ హెచ్ 24,ఎంఫ్ రకం గడ్డి విత్తనాలు 75శాతం అందుబాటులో ఉన్నాయని,బోరు బావుల కింద నీటి వసతి ఉన్న రైతులు ఈ విత్తనాలు తీసుకెళ్లి సాగు చేసుకోవాలని సూచించారు.60 రోజులకు తొలి కోత వస్తుందన్నారు.పచ్చిమేపు తోనే అధిక పాల దిగుబడి సాధ్యమని వేసవిలో పాల దిగుబడి తగ్గకూడదంటే పచ్చిమేపు అందించాలని సూచించారు.పశువైద్య సిబ్బంది ఆయా గ్రామాలకు వచ్చినప్పుడు రైతులు సహకరించి గాలికుంటు టీకాలు వేయించుకోవాలని సూచించారు.

## కుళ్ళిన కూరగాయలు...! గడువు తీరిన వంట సరుకులు...!

ప్లాస్టిక్ కవర్ల వినియోగంతో ఇడ్లీల తయారీ...!

ఫుడ్ సేఫ్టీఅధికారుల తనిఖీలో వాస్తవాలు వెలుగులోకి...!

ధర్మవరం,మార్చి17,ప్రభాతవార్త



తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు..





గడువుతీరిన వంట సరుకులు

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదన్న సదుద్దేశంతో ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల ఏర్పాటు చేసి అందులో చదువుకొనే విద్యార్థులకు ఎటువంటి లోటు రాకుండా కోట్ల రూపాయలతో అన్ని వసతులు కల్పిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల, గురుకులాల్లో అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కలుషిత ఆహారం, అన్నంలో పురుగులు, దారుణమైన కూరల కారణంగా తరచూ ఫుడ్ పాయిజన్ కు గురై విద్యార్థులు ఆసుపత్రి పాలవుతున్నారు.ఫిర్యాదులు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, పేద విద్యార్థుల ప్రాణాలు గాలిలో దీపాలుగా మారాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఆ శాఖ వార్డెన్లు, అధికారులు చేస్తున్న నిర్వాకం వల్ల ఆ గ్రామీణ పేద విద్యార్థులు కుళ్ళిన కూరగాయలు, గడువు తీరిన వంట సరుకులతో వండిన కల్తీ ఆహారం తినలేక అవస్థలు పడుతున్నారనే వాస్తవాలు బయట పడుతూనే ఉన్నాయి. సరిగ్గా ఇలాంటి సంఘటనే మంగళవారం మధ్యాహ్నం ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ సంక్షేమ కళాశాల బాలుర వసతి గృహంలో చోటు చేసుకుంది. అనుకోకుండా సత్యసాయి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు కళాశాల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో వాస్తవాలన్నీ వెలుగులకు వచ్చాయి. ఉమ్మడి అనంతపురం జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి దేవరాజ్ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించగా వసతి గృహంలో కుళ్ళిపోయిన కూరగాయలు, గడువు తీరిపోయిన ఉప్మా రవ్వ, ఇడ్లీ రవ్వ, మసాలాపొడులు తదితర వస్తువులు గడువు తీరిపోయినప్పటికీ వంట చేసేందుకు ఉపయోగిస్తున్నట్టు వాస్తవాలు బయటపడ్డాయి. దీంతో ఆగ్రహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు హాస్టల్ వార్డెన్ మధుసూదన్ రెడ్డి,వంట మనిషి చేస్తున్న నిర్వాకాన్ని తీవ్రంగా మందలిస్తూ హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే కచ్చితంగా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. వసతి గృహంలో ఆహార పదార్థాలతో పాటు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న మరి కొన్ని వంట సరుకులను వంట సామాగ్రిని పరిశీలించి విద్యార్థులు తినే ఆహారం పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. అంతేకాకుండా విద్యార్థులకు కూడా ఇలాంటి కల్తీ ఆహారం తింటే ఆరోగ్యం పాడవుతుందని జాగ్రత్తలు పాటించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. వసతి గృహంలో ఉన్న సందర్భంలో బయట నుండి ఫాస్ట్ ఫుడ్ తెచ్చుకుని తినడం మంచి అలవాటు కాదని, అంతేకాకుండా బయట పదార్థాలు తెచ్చుకో రాదని విద్యార్థులకు తెలిపారు. వసతి గృహంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సరుకులతోనే నాణ్యమైన భోజనం వండించుకునే విధంగా వార్డెన్ లతో చెప్పి చేయించుకోవాలని తెలిపారు. అయితే వార్డెన్ మధుసూదన్ రెడ్డిని తీవ్రంగా మందలిస్తూ ఇప్పటికే పలు దఫాలు మందలించామని ఇదే పునరావృతమైతే చర్యలు తీవ్రంగా ఉందని హెచ్చరించారు.

## కొత్తచెరువు మండలంలో రైతన్న మీకోసం కార్యక్రమం..

హాజరుకానున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి పల్లె

కొత్త చెరువు మార్చి 17 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రైతన్న మీకోసం ఇంటింటికి కార్యక్రమం మండలంలోని పోతులకుంట , మర కుంటపల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయ శాఖ అధికారులు ఆధ్వర్యంలో నిర్వహించబడును ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరవుతారు. ఉదయం 9 గంటలకు కొత్తచెరువు మండలం పోతులకుంట గ్రామంలో,ఉదయం 10.30 గంటలకు మర కుంటపల్లిలో ఏర్పాటుచేసిన రైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 11గంటలకు పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రభుత్వం వికలాంగులకు ఉచితంగా ఏర్పాటుచేసిన బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని కోరారు

## ఆస్తి పన్ను బకాయిలపై 50 శాతం వడ్డీ రాయితీ



మున్సిపల్ కమిషనర్ లక్ష్మీదేవి

గుంతకల్లు, మార్చి 17 ప్రభాతవార్త

ఆస్తి పన్ను బకాయిలపై ప్రభుత్వం 50 శాతం వడ్డీ రాయితీ ఇవ్వనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.లక్ష్మీదేవి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 31 వరకు ఒకేసారి ఆస్తి పన్ను చెల్లించే వారికి రాయితీ లభిస్తుందన్నారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## గౌనివారిపల్లి...అన్నదాత సుఖీభవ ప్రోగ్రాంలో టిడిపి నేతలు





కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు

గోరంట్ల, మార్చి 17 ప్రభాతవార్త

గోరంట్ల మండలం గౌనివారిపల్లి గ్రామంలో మంగళవారం టిడిపి మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణచౌదరి ఆధ్వర్యంలో పిఎం కిసాన్ మరియు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు ఉత్తమరెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు రవిమోహన్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తిరుపాల్, నాగభూషణం (స్టోర్ డీలర్), మాజీ ఎంపిపి విద్యాధరణి, జనసేన అధ్యక్షులు సంతోష్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రోహిత్, ఏఓ శంకర్‌నాయక్, రామకృష్ణ, బూత్ ఇన్‌చార్జ్, రాఘవేంద్ర, ప్రభాకర్, శ్రీనివాసులు, జె.శంకర్, మురళి, సునీల్‌కుమార్, రామకృష్ణ, వృషభదేవుడు, రంగప్ప, ఆంజనేయులు, లక్ష్మినారాయణ, శ్రీశైలం శ్రీనివాసులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అగ్రిటెక్ ద్వారా రైతుల చేతుల్లోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం

- వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ - షేక్షానుపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి అవగాహన



రైతులకు అవగాహన కల్పిస్తున్న ఉరవకొండ ఏడీఏ ఎస్.సత్యనారాయణ

ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త

అగ్రిటెక్ ద్వారా రైతుల చేతుల్లోనే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వస్తుందని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు ఎస్.సత్యనారాయణ అన్నారు. మండల పరిధిలోని షేక్షానుపల్లి గ్రామంలో మంగళవారం రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి రైతుల ఇళ్లకు వెళ్లి పంచ సూత్రాలు, తదితర అంశాలపై



అగ్రిటెక్ కరపత్రాలను విడుదల చేస్తున్న ఏడీఏ ఎస్.సత్యనారాయణ

అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ సాంకేతికత వినియోగించడం ద్వారా పెట్టుబడి ఖర్చు తగ్గి, దిగుబడి పెరిగి లాభాలు పొందవచ్చన్నారు. వ్యవసాయంలో డీప్‌టెక్ కృత్రిమ మేధస్సు, డ్రోన్లు, రోబోటిక్స్, ఉపగ్రహ సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలోకి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలోని ప్రతి రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఫార్మర్ ఐడీ ఇవ్వడం ద్వారా ప్రతి రైతు వివరాలను ఒక సమగ్ర డిజిటల్ వ్యవస్థలోకి తీసుకొని రావడం, భూమి, రైతు పంట సేవలు, అన్ని ఒకే వేదికపై అందుబాటులోకి వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. దీనివల్ల రైతుకు సేవలు వేగంగా అందడమే కాకుండా పథకాల అమలు సులభం అవుతుందన్నారు. ఈ-పంట ద్వారా సాగు విస్తీర్ణాన్ని డిజిటల్‌గా నమోదు చేస్తూ పారదర్శకతను పెంచుతూ రైతులు స్వయంగా పంట బుకింగ్ చేసుకునే సాదుపాయం కూడా ఫార్మర్ యాప్‌లో ఏపీ ఎయిమ్స్ 2.0 అందుబాటులో ఉంచడం, పంటల్లో వచ్చే చీడపీడలను గుర్తించడానికి ఏఐ ఆధారిత బెస్ట్ సర్వలెన్స్ వ్యవస్థను వినియోగంచడం ద్వారా రైతులకు సమయానుకూలంగా వ్యవసాయ సలహాలు, హెచ్చరికలు ఎప్పటికప్పుడు పంపిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన వ్యవసాయ సహాయకులు రాజేశ్వరి, వ్యవసాయ విస్తరణ అధికారి భరత్‌రాజ్, ఆర్‌ఎస్‌కే సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి ప్రాజెక్టులో అంగన్‌వాడి వర్కర్, ఆయాల నియామకాలు

గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త



నియామకపు పత్రాలను అందజేస్తున్న దృశ్యం

స్త్రీ శిశు సంక్షేమ శాఖ గుత్తి ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడి వర్కర్లు, హెల్పర్లుగా ఎంపికైన వారికి మంగళవారం ప్రాజెక్ట్ సిడిపిఓ ఎల్లమ్మ నియామకపు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కొత్తపల్లి అంగన్‌వాడి వర్కర్‌గా సృజన, పామిడి-1 అంగన్‌వాడి కేంద్రం హెల్పర్‌గా కవిత, వెయిలకోలపెంట హెల్పర్‌గా సుస్మిత, కొత్తపేట హెల్పర్‌గా ఊర్మిళ, నాగసముద్రం హెల్పర్‌గా సుశీల, ఎద్దులపల్లి హెల్పర్‌గా అరుణ, వైటి చెరువు హెల్పర్‌గా రహీంబిలకు సిడిపిఓ ఎల్లమ్మ ఉత్తర్వులను అందజేశారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్‌పై అవగాహన కార్యక్రమం

చెన్నేకొత్తపల్లి, మార్చి 17ప్రభాతవార్త





అవగాహన కల్పిస్తున్న దృశ్యం

చెన్నేకొత్తపల్లి మండలంలోని నాగసముద్రం, గ్రామంలో సచివాలయం ఆరోగ్య కార్యకర్తలు హెచ్.పి. వి.వ్యాక్సిన్‌పై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ వ్యాక్సిన్‌పై ప్రజలకు అవగాహన కల్పించారు తదుపరి 14 సంవత్సరాలు వయసు కలిగి 15 సంవత్సరాలు లోపల ఉన్న బాలికలకు వ్యాక్సిన్ వేయటం జరుగుతుంది బుధవారం శనివారం రోజులలో తప్ప దినాలలో వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతిరోజు పదిమంది బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వటం జరుగుతుందని వైద్యాధికారి రవి నాయక్ తెలిపారు.

## నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన కె.ఆర్ తోయేష్ కృష్ణ

అమరాపురం మార్చి 17 ప్రభాతవార్త



ఎంపికైన విద్యార్థి దృశ్యం

మండల పరిధిలోని కెంకెర గ్రామానికి చెందిన మాజీ వాలంటర్ రంగనాథ్ కుమారుడు కె.ఆర్ తోయేష్ కృష్ణ 2026 27వ విద్యా సంవత్సరమునకు జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించారు. విద్యార్థి కె.ఆర్. తోయేష్ క్రిష్ణ నవోదయ పరీక్షలకు గాను శిక్షణను గుడిబండ మండల కేంద్రంలోని వర్ష సైనిక్ స్కూల్ నందు పొందినట్లు విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తెలిపారు. అమరాపురం మండలం హేమావతి గ్రామ పంచాయతీ కెంకెర గ్రామానికి చెందిన కె.ఆర్. తోయేష్ క్రిష్ణ నవోదయ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాసులు, టిచర్ లిఖిత, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహ మూర్తి, అకాడమిక్ ఇన్స్పెక్టర్ రామాంజినేయులు పాఠశాల సిబ్బంది అభినందించారు, ఈ సందర్భంగా అమరాపురం ఎంపీపీ కెంకెరఈరన్న విద్యార్థిని అభినందించారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆశీస్సులు అందించారు. అదే విదంగా కెంకెర గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# ఆర్టీసీ బస్టాండ్‌వద్ద వాహనాలు నిలిపితే కేసులు రాస్తాం

**- అనుమతుల్లేని సీఎన్‌జీ వాహనదారులకు ఎంవీఐ హెచ్చరికలు**

**ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త**

ఉరవకొండ ఆర్టీసీ బస్టాండ్, పరిసరాల్లో వాహనాలు నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకొని రాకపోకలు సాగిస్తే కేసులు రాస్తామని గుంతకల్లు మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ రాజాబాబు స్పష్టం చేశారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో అనుమతుల్లేని సీఎన్‌జీ ఎర్టిగా, ఇతరత్రా కార్లను నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకొంటుండటంతో ఆర్టీసీ ఆదాయానికి గండి పడటంతోపాటు ట్యాక్సులు కడుతున్న తమ వాహనాలకు బాడుగలురాక తాము జీవనోపాధి కోల్పోతున్నామని వాటిని నియంత్రించాలని ప్రైవేటు వాహనదారులు అధికారులకు వినతిపత్రాలు అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో మంగళవారం స్థానిక పోలీస్ సర్కిల్ కార్యాలయంలో అప్‌గ్రేడ్ పోలీస్ స్టేషన్ సీఐ మహానంది, ఆర్టీసీ డిపో మేనేజర్ హంపన్న సమక్షంలో ఎంవీఐ సదరు సీఎన్‌జీ వాహనదారులు, పిర్యాదు చేస్తున్న ప్రైవేటు వాహనదారులతో చర్చించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ సీఎన్‌జీ వాహనాలు పట్టణంలో కనబడరాదన్నారు. లేదు తాము నష్టపోతామంటే ప్రైవేటు వాహనాలతోపాటు మీ వాహనాలను కూడా గవిమఠం ఆవరణంలో నిలుపుకొని బాడుగలకు నడుపుకోవాలని అధికారులు సూచించినట్లు తెలిసింది. కాగా ఉరవకొండలో సీఎన్‌జీ వాహనాల పంచాయతీ రోజుకో మలుపు తిరుగుతుండగా సంబంధిత శాఖల అధికారులు ఎలాంటి అనుమతులు లేకుండా తిరుగుతున్న సీఎన్‌జీ వాహనదారులకు నిక్కచ్చిగా ఆదేశాలు జారీ చేయలేకపోతుండటం విమర్శలకు తావిస్తోంది.

# ఉరవకొండ కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మికు ప్రజా సేవారత్న అవార్డు

**- ప్రధానం చేసి ఘనంగా సన్మానించిన జన విజ్ఞాన వేదిక**

**ఉరవకొండ, మార్చి 17 ప్రభాతవార్త**



కేజీబీవీ ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మికు ప్రజాసేవా రత్న అవార్డు అందించి సన్మానిస్తున్న జేవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరిప్రసాద్ యాదవ్

ఉరవకొండలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ ఎం.ధన లక్ష్మికు జన విజ్ఞాన వేదిక ప్రజా సేవారత్న అవార్డు అందించి ఘనంగా సన్మానిం చింది. జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక కేజీబీవీలో నిర్వహించిన కార్యక్రమంలో జేవీవీ రాష్ట్ర కార్యదర్శి ఎస్.హరి ప్రసాద్ యాదవ్ ప్రిన్సిపాల్ ఎం.ధన లక్ష్మిను శాలువాకప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించి జ్ఞానికను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్.హరిప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ



కార్యక్రమంలో పాల్గొన్న బాలికలు

ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి కేజీబీవీలోని బాలికలను కన్నబిడ్డల్లా వారి బాగోగులు చూసుకుంటూ వారికి చక్కటి విద్యాబోధన అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుండటం అభినందనీయమన్నారు. అవార్డు గ్రహిత ప్రిన్సిపాల్ ఎం.ధనలక్ష్మి మాట్లాడుతూ జేవీవీ అందించిన అవార్డు తనపై మరింత బాధ్యతను పెంచిందని కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి సుధాకర్, కేజీబీవీ ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ప్రబోధానంద సేవాసమితి ఆధ్వర్యంలో క్యాలెండర్లు ఆవిష్కరణ



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త**

గుత్తి పట్టణంలో మంగళవారం ప్రబోధానంద త్రైత సిద్ధాంత ప్రబోధా సేవాసమితి ఆధ్వర్యంలో రూపొందించిన పరాభవనామ తెలుగు సంవత్స రాది క్యాలెండర్‌ను మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూరుబి తన గృహంలో ఆవిష్క రించారు. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా, తహశీల్దార్ పుణ్యవతి, అర్బన్ సిఐ రామారావు, ఎస్ఐ సురేష్‌బాబు, తదితరులు తమ చాంబర్లలో క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ భగవద్గీత శ్లోకాలతో, సారాంశంతో క్యాలెండర్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవికుమార్, సభ్యులు బ్రహ్మయ్య, వలి, నాగరాజు, చంద్రశేఖర్, రామాంజనేయులు, పవన్, గోపాల్, ఈరన్న, కృష్ణ, సురేష్, ఆమూస్, దేవేంద్ర, శ్రీనివాసరావు, మధు, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌నాయుడును టీటీడీ చైర్మన్ పదవి నుంచి తొలగించాలని కోరుతూ నిరసన కార్యక్రమం

**పరిగి మార్చి 17(ప్రభాత వార్త ):**

పరిగిమండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఆదేశాల మేరకు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ.. తిరుమల వంటి పవిత్ర క్షేత్రంలో వివాదాస్పద వ్యక్తి చైర్మన్ గా కొనసాగడం భక్తుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళ గురించి వచ్చిన ఆరోపణలను పట్టించుకోకపోవడం దురదృష్టకరమన్నారు. వీడియోలు, ఫోటోలు వెలుగులోకి వచ్చినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవ డాన్ని ఖండించారు. నిరసన తెలిపిన మహిళలు, వైయస్ఆర్ సీపీ శ్రేణులపై దాడులు జరగడం, వారిపైనే కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. అక్రమంగా పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ నాయుడుపై చర్యలు తీసుకునే వరకు వైయస్ఆర్ సీపీ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వైయస్ఆర్ సీపీ హయాంలో తిరుమల పవిత్రతను కాపాడేందుకు అనేక సంస్కరణలు చేపట్టామని తెలిపారు. ప్రస్తుతం కూటమి పాలనలో ఆలయాల పవిత్రత దెబ్బతింటోం దని విమర్శించారు. ప్రజలు అన్నింటిని గమనిస్తున్నారని, ఈ అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రజల పక్షాన వైయస్ఆర్ సీపీ పోరాటం కొనసాగుతుందన్నారు.. ఈ నిరసన కార్యక్రమంలో మడకశిర సమన్వయకర్త ఈరలకప్ప మరియు జిల్లాలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,ఇతర ముఖ్య నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



నిరసన కార్యక్రమంలో వైసీపీ శ్రేణులు

# ప్రశాంతంగా జరిగిన ఇంటర్ పరీక్షలు..

**పరీక్షకు 180 మంది విద్యార్థులు గైరహాజరు**

**కొత్తచెరువు మార్చి 17 ప్రభాతవార్త**



రాష్ట్ర పరిశీలకులు సౌజన్య. చిలమత్తూర్ ,లేపాక్షి పరీక్షా కేంద్రాలలో పరిశీలించారు

శ్రీ సత్య సాయి జిల్లాలో 41 పరీక్ష కేంద్రాల యందు 19 వ రోజు ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయనీ డి ఐ ఈ ఓ చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. మంగళవారం ప్రథమ సంవత్సర విద్యార్థులకు కెమిస్ట్రీ పరీక్ష జరిగింది. జిల్లా వ్యాప్తంగా 6575 మంది విద్యార్థులకు గాను 6385 మంది విద్యార్థులు హాజరు అయ్యారు. 180 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు. రాష్ట్ర పరీక్షల పరిశీలకులు సౌజన్య హిందూపురం, చిలమత్తూరు మరియు లేపాక్షి పట్టణాల లోని పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి, జిల్లా పరీక్ష నిర్వహణ కమిటీ సభ్యులు, ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులు మరియు కస్టోడియన్ లు జిల్లాలోని వివిధ పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని డిఐఈఓ తెలిపారు.

# మాధకద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దు

**ధర్మవరంటౌన్ , మార్చి 17 ప్రభాతవార్త**



మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ చంద్రమణి

మాదక ద్రవ్యాలతో జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రమణి సూచించారు. పట్టణంలోని ఎల్పీ సర్కిల్లోని శ్రీపద్మావతి మహిళా డిగ్రీకళాశాలలో మంగళవారం మాధక ద్రవ్యాల దుర్వినియోగంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ధర్మవరం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ చంద్రమణి విచ్చేసి మాట్లాడారు... మారుతున్న సమాజంలో నేటి యువత ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించార. మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ప్రభుత్వం చిత్తశుద్దితో చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఎక్సైజ్ శాఖ ద్వారా జిల్లాలో యువతకు అవగహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం ఎక్సైజ్ శాఖ సీఐ హరికృష్ణ , ధర్మవరం ఎస్ఐ చాంద్ బాషా, చిల్డ్రన్ ఆఫ్ ఇండియాఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ కొండప్ప, కళాశాల ప్రిన్సిపల్ మల్లికార్జున పాల్గొన్నారు.

# సెల్ టవర్ నిర్మాణం ఆపాలని కాలనీ వాసులు ధర్నా..

**అక్కడ సెల్ టవర్ నిర్మిస్తే ఆ రేడియేషన్స్ తో పెను ప్రమాదం..**

**కొత్తచెరువు మార్చి 17 ప్రభాతవార్త**



సెల్ టవర్ నిర్మాణం ఆపాలని పంచాయతీ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహిస్తున్న కాలనీవాసులు.

కొత్తచెరువు ప్రభుత్వ వైద్యశాల సమీపంలో ప్రభుత్వ అధికారులు సెల్ టవర్ నిర్మించడానికి అనుమతి ఇవ్వడంతో సెల్ టవర్ నిర్మించ డానికి ఏర్పాటు చేస్తున్నడం తో చుట్టుపక్కల కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పంచాయతీ కార్యాలయం ముందర కొంతసేపు ధర్నా నిర్వహించారు శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు ప్రభుత్వ వైద్య శాల ఎదురుగా సెల్ టవర్ నిర్మించడానికి ప్రభుత్వ అధికారులు అనుమతి ఇవ్వడం జరిగింది చుట్టుపక్కల ఉన్న ప్రజలు ఈ ప్రాంతంలో సెల్ టవర్ నిర్మిస్తే ఆ రేడియేషన్ వల్ల చిన్న పిల్లలు వృద్దులు మహిళలు ఇలా అనేకమంది కి ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని కొత్తచెరువు పంచాయతీ కార్యాలయం ముందు గ్రామ ప్రజలు ధర్నా నిర్వహించారు ఆ ప్రాంతంలో సెల్ టవర్ కాకుండా మరి ఎలాంటివి నిర్మాణాలు చేపట్టిన మాకు ఎలాంటి అభ్యంతరం లేదని ప్రజలు తెలిపారు ప్రభుత్వ అధికారులు ఇప్పటికైనా స్పందించి సంబంధిత ప్రాంతంలో సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపాలని కోరారు.

# ఆత్మహత్యకు యత్నించిన పదో తరగతి విద్యార్థిని మృతి

**కంబదూరు, మార్చి 17 , ప్రభాత వార్త**



ఆసుపత్రిలో మృతి చెందిన మైథిలి

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న మైథిలి (15) ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఎస్సై లోకేష్ తెలిపిన వివరాలమేరకు, పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో చదువుపై దృష్టిపెట్టాలని తల్లిదండ్రులు మందలించినట్టు సమాచారం. దీంతో మనస్తాపానికి గురైన మైథిలి శనివారం ఐరన్ మాత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించింది. అస్వస్థతకు గురైన ఆమెను వెంటనే అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే మంగళవారం తెల్లవారుజామున చికిత్స పొందుతూ మైథిలి మృతి చెందింది. కూతురు మృతి పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. దీంతో కంబదూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. మార్చి 16న తొలిరోజు జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థినీ హాజరు కాలేదని విద్యశాఖ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

**కలెక్టర్కు వినతిపత్రం అందించిన వైయస్సార్‌టిఏ నాయకులు**

**పుట్టపర్తి, మార్చి 17, ప్రభాతవార్త**



వినతి పత్రం అందిస్తున్న దృశ్యం

ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ కు వైయస్ఆర్టిఏ సంఘం నాయకులు విన్నవించుకున్నారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారం, వే రివిజన్ కమిషన్ నియామకం, మధ్యంతర భృతి ప్రకటన, పెండింగ్ డిఏ ల విడుదల, ఈఎల్ఎస్, పిఎఫ్ రుణాలు, రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపుల గురించి వినతి వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. రిటైర్ అయిన ఉద్యోగులకు రావాల్సిన గ్రాట్యూటీ, లీవ్ ఇన్‌హాన్స్మెంట్‌మెంట్ కమ్యూటేషన్ వంటి బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి.వి.రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి లీలా ఇంద్ర ప్రసాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెంషీద్ , నాయకులు భాస్కర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శివయ్య, శ్రీనివాసరెడ్డి, క్రిస్టప్ప, శ్రీనివాసులు, మనోహర్ రెడ్డి, సునీత, అనిత, ఇందిర, సురేష్, మహమ్మద్ అలీ , జమీర్, ప్రభాకర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 27 మందికి రూ.36లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

**ధర్మవరంటౌన్ , మార్చి 17 ప్రభాతవార్త**

ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా 27 మందికి రూ.36లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను నియోజకవర్గటీడీపీ ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ అందజేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను అందజేసి మాట్లాడారు... గతంలో ఎన్నడూలేని విధంగా పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం ఖర్చు చేస్తోందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో 360 మందికి రూ.2.55కోట్లు సాయం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతంకాటమయ్య, చింతలపల్లిమహేశ్ చౌదరి, నరేంద్ర చౌదరి పరిశేసుధాకర్, సంధారాఘవ పణికుమార్, భీమినేనిప్రసాద్నాయుడు, పురుషోత్తంగౌడ్, కేశగాళ్లశీన, కొత్తపేట ఆది, జింకా పురుషోత్తం, సీఎన్బి రామకృష్ణ, మాదనసుబ్బయ్య, రాంపురం శీన, గంగారపురవి, చిలకల ఫక్రుద్దీన్, అనిల్, కరెంటుఆది, గోనుగుంట్ల నారాయణరెడ్డి, సురేంద్రనాయుడు, చీమల రామాంజి, పాల్గొన్నారు.

# షాపింగ్ పేరుతో మహిళల చోరీ

**రూ.20వేలు విలువ చేసే బంగారు ఆభరణాలు దొంగతనం**

**పోలీసులకు పిర్యాదు చేసి షాపు యజమాని**

**ధర్మవరంటౌన్ , మార్చి 17 ప్రభాతవార్త**



షాపులో దొంగతనం చేస్తున్న మహిళల సీసీ పుటేజీ



బాదితుడు వినయకుమార్

పట్టణంలోని వాసవి లేడీస్ కార్నర్ లో ఆరుగురు మహిళలు షాపింగ్ పేరుతో షాపులోకి వెళ్లి చోరీ చేశారు. వివరాల మేరకు...పట్టణంలోని దుర్గమ్మ ఆలయం వెనుక ఉన్న యాక్సిస్ బ్యాంకు సమీపంలో వినయ్ కుమార్ వాసవి కలెక్షన్స్ దుకాణం ఏర్పాటుచేసుకున్నాడు. సోమవారం మద్యాహ్నం షాపులో సేల్‌గర్ల్ ఒక్కరే ఉండటంతో ఆరుగురు మహిళలు బ్యాగులతో షాపులోకి వచ్చి ముగ్గురు మహిళలు వస్తువులు కొనుగోలు చేస్తున్నట్లు మరో ముగ్గురు మహిళలు షాపులో ఉన్న వస్తువులు దండలు, గాజులు, కమ్మలు ఇలా దాదాపు రూ.20వేలు విలువ చేసే వస్తువులను దొంగతనం చేశారు. సోమవారం రాత్రి షాపుకు వచ్చిన యజమానని కస్టమర్‌కు వస్తువులు అమ్మేందుకు చూడగా కొన్ని వస్తువులు కనిపించకపోవడంతో సీసీ కెమరాలోని పుటేజీని పరిశీలించారు. సీసీపుటేజీలో దొంగతనం చేసిన విజువల్స్ రికార్డు నమోదైంది. సీసీ పుటేజీని తీసుకుని షాపు యజమాని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదుచేశాడు. కేసు నమోదు చేసుకుని దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సీఐ నాగేంద్రప్రసాద్ తెలిపారు.

# టీటీడీ చైర్మన్‌ను వెంటనే తొలగించాలి..

**వైసిపి నాయకులు డిమాండ్ చేశారు**

**కొత్తచెరువు మార్చి 17 ప్రభాతవార్త**



టిటిడి చైర్మన్ బిఆర్ నాయుడు తొలగించాలని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన వైసీపీ నేతలు

రాష్ట్రంలో ఒక పవిత్రమైన పుణ్యక్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం ఒక ప్రత్యేక స్థానం ఉంది అలాంటి దేవస్థానంలో వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ఉండి ఒక మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ రాసలీల కొనసాగించిన టిటిడి చైర్మన్ బి ఆర్ నాయుడు ని వెంటనే చైర్మన్ పదవి నుంచి తొలగించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కొత్తచెరువు బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద వైసిపి నాయకులు కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు వెంటనే చైర్మన్ నుంచి తొలగించి పుణ్యక్షేత్రం యొక్క ప్రతిష్ట ను కాపాడాలన్నారు అలాగే వైసిపి నాయకులు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ పైన అక్రమ కేసులు ను వెంటనే తొలగించాలని నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్యాంసుందర్ రెడ్డి, బిసి స్టేట్ సెక్రటరీ వాల్మీకి శంకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు నారాయణ, మహిళా కార్యదర్శి వడ్డే అశ్విని, ఎస్సీ సెల్ కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు సోషల్ మీడియా కార్యదర్శి చెనరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుత్తిలో ఘనంగా బీరప్పస్వాముల ఊరేగింపు

**గుత్తి, మార్చి 17 ప్రభాతవార్త**



బీరప్ప స్వాములను ఊరేగిస్తున్న దృశ్యం

పట్టణంలో మంగళవారం కురబల ఆరాధ్య దైవమైన బీరప్పస్వాములను ఘనంగా ఊరేగించారు. స్థానికబీసీ కాలనీ లోఉన్న గంగమ్మ, పెద్దమ్మ ఆలయాల్లో ప్రత్యేకపూజలు గావించారు. అనంతరం స్వాములను పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. పాదయాత్రగా గుత్తి నుండి వజ్రకరూర్ మండలం గంజిగుంట గ్రామం వరకు ప్రదర్శన గావిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.

# కస్తూరిబా గాంధీ,ఎంజెపి కళాశాలను తనిఖీ చేసిన తహశీల్దారు

**గుడిబండ మార్చి 17 ప్రభాతవార్త**



భూరీసర్వే ను పరిశీలిస్తున్న దృశ్యం

మండలంలో తహశీల్దారు శ్రీధర్ పలు విద్యాలయాలు, ప్రభుత్వ కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థినుల హాజరు, బోధన విధానం, వసతి సౌకర్యాలను సమీక్షించారు. విద్యార్థులకు అందుతున్న సదుపాయాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, మరింత నాణ్యతతో విద్య అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. తదనంతరం మహాత్మా జ్యోతిరావు ఫూలే కళాశాలను తనిఖీ చేసి, విద్యార్థుల హాజరు, బోధనా ప్రమాణాలు, మౌలిక సదుపాయాలపై అధ్యాపకులతో చర్చించారు. విద్యార్థులు విద్యలో రాణించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కరికెర పంచాయతీలో జరుగుతున్న భూసర్వే పనులను పరిశీలించిన తహశీల్దారు, పనుల పురోగతిని తెలుసుకున్నారు. సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, ఎలాంటిలోపాలు లేకుండా ఖచ్చితత్వంతో పనులు పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్‌లురమాదేవి, మంజుల, జయలక్ష్మి, విఆర్ఓ త్యాగరాజు, సర్వేయర్‌లు నాగభూషణ్, దేవన్న తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ధర్మవరం ముస్లిం, మైనార్టీలకు పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు...!

**- టీడీపీకి ముస్లిం మైనార్టీలు ఇచ్చిన సహకారాన్ని మరువలేమన్న శ్రీరామ్..- ఇఫ్తార్ విందులో పాల్గొన్న ధర్మవరం జనసేన ఇన్చార్జ్ చిలకం మధుసూదన్ రెడ్డి..**



ఇఫ్తార్ విందులో మైనార్టీ నాయకులకు వడ్డిస్తున్న పరిటాల శ్రీరామ్

**ధర్మవరం, మార్చి17, ప్రభాతవార్త**

ధర్మవరంలోని ముస్లిం, మైనార్టీలకు టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. అత్యంత పవిత్రమైన రంజాన్ని మాసాన్ని పురస్కరించుకుని శ్రీరామ్ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం రోజు ధర్మవరంలోని మదీనా మసీదులో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. ఈ ఇఫ్తార్ విందులో శ్రీరామ్ తో పాటు ధర్మవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి చిలకం మధుసూదన్ రెడ్డి గారు కూడా పాల్గొన్నారు. ముందుగా ముస్లిం మత పెద్దలు, ఉపవాస దీక్షలు ఉన్న వారితో కలిసి శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం వారికి పండ్లు అందజేసి దీక్షలు విరమింపజేశారు. ముస్లిం సోదరులందరికీ ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఆ తర్వత శ్రీరామ్, మధుసూదన్ రెడ్డిలు స్వయంగా వారికి భోజనం వడ్డిస్తూ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. కఠోర ఉపవాస దీక్షలు ఉంటూ సేవా కార్యక్రమాలతో ఈ మాసం అంతా గపడటం రంజాన్ అసలైన ప్రాముఖ్యత అన్నారు. ఇది మనిషిలో క్రమశిక్షణను, ఆహారం విలువను తెలియజేస్తుందన్నారు. ధర్మవరంలో మొదటి నుంచి ముస్లిం మైనార్టీలు తెలుగుదేశం పార్టీకి అండగా నిలబడ్డారన్నారు. తాను ధర్మవరంకి వచ్చినప్పటినుంచి వెంట నడుస్తూ ప్రోత్సహిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముస్లింల పక్షపాతిగా పని చేస్తున్నారన్నారు. గతంలో ఇమామ్, మోజన్లకు పెండింగ్ లో ఉన్న రూ.90కోట్ల వేతనాల్ని ఒకసారి విడుదల చేశారన్నారు. ఇప్పుడు మరోసారి 6నెలల వేతనాన్ని రంజాన్ పండుగకు మూడు రోజుల ముందే విడుదల చేశారన్నారు. మొత్తం రూ.45కోట్ల రూపాయలు వారికి పండుగ వేళ అందుతోందన్నారు. అంతే కాకుండా గత ప్రభుత్వంలో రద్దు చేసిన అనేక పథకాల్ని మళ్లీ పునరుద్ధరిస్తున్నారని శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి లు తెలిపారు..

# ఫస్ట్ స్టెప్స్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన

**ముఖ్య అతిథులుగా డీఎస్పీ నర్సింగప్ప, ఎస్ఐ వెంకటేశులు**

**పెనుకొండ మార్చి 17 ప్రభాతవార్త**




రోడ్డు భద్రతపై అవగాహనలో డీఎస్పీ, ఎస్సై, ప్లే స్కూల్ చిన్నారులు

పట్టణంలోని ఫస్ట్ స్టెప్ ప్లే స్కూల్ ఆధ్వర్యంలో సోమవారం రోడ్డు భద్రతపై స్కూల్ విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీఎస్పీ నర్సింగప్ప, ఎస్ఐ వెంకటేశులు హాజరయ్యారు. రోడ్డుపై ప్లేకార్డులు పట్టుకొని అవగాహన కల్పిస్తున్న ప్లే స్కూల్ చిన్నారులు హెల్మెట్ ధరించండి, సీట్ బెల్ట్ వేసుకోండి, మద్యం సేవించి డ్రైవ్ చేయొద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి, ఎస్ ఐ లు మాట్లాడుతూ ఈకార్యక్రమం ద్వారా ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడంతో పాటు, రోడ్డు ప్రమాదాలను తగ్గించాల్సిన అవసరాన్ని తెలియజేసిన చిన్నారులను, ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకులు శబరీష్, రఘురాం, సాహితి, సౌజన్య మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే పిల్లల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం చాలా అవసరమని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంబాలపల్లి బిధానిపల్లి మధ్య బిటి రోడ్డుకు భూమి పూజ చేసిన తెదేపా నాయకులు

**దశాబ్దాల కాలంగా గ్రామాల మధ్య రోడ్డు లేక గ్రామస్తులు ఇబ్బందులు**

**రొద్దం మార్చి 17 ప్రభాత వార్త**



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న తెదేపా నాయకులు

మండలంలోని బీదనపల్లినుండి కంబాలపల్లికి దశాబ్దాలుగా దారిలేకనానా అవస్థలు పడేవారు ప్రభుత్వం వచ్చిన తర్వాత బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చొరవతో బీ టి రోడ్డుకు మండల తెదేపా నాయకులు భూమి పూజ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా సర్పంచ్ మంజు పంచాయతీ ప్రజలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల కలను మంత్రి సవిత నిజం చేసిందని గ్రామాల మధ్య రోడ్డు లేక గ్రామస్తులు ఎన్నో ఇబ్బందులు పడేవారని వర్షాకాలంలో రైతులు పొలాల్లోకి వెళ్లాలంటే మరీ ఇబ్బందిగా ఉండేదని ఈ రోజున రోడ్డుకు భూమి పూజ చేయడం చాలా సంతోషంగా ఉందని పంచాయతీ ప్రజలు మంత్రి సవితకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నరహరి మాధవ నాయుడు చిన్నప్పయ్య వెంకటరామిరెడ్డి టైలర్ ఆంజనేయులు నరసింహులు మారెప్ప రవి కుమార్ యాదవ్ రమేష్ యాదవ్ వీరాంజనేయులు రామచంద్ర శ్రీనాథ్ చౌదరి పవన్ కుమార్ మహబూబ్ బాషాఎల్ఐసి అంజనేయులు మనోహర్ మురళి నరసింహారెడ్డి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నిర్దేశిత కడువులోగా భూములను అప్పగించండి

**జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్..**

**పుట్టపర్తి (కలెక్టరేట్), మార్చి 17, ప్రభాతవార్త**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి, పునరుత్పాదక ఇంధన వనరుల స్థాపన కోసం ఏపీఐఐసీ, నెడ్‌క్యాప్ సంస్థలకు కేటాయించిన భూములను నిర్దేశిత గడువు లోపల అప్పగించాలని జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భూసేకరణలో ఉన్న అడ్డంకులను తొలగించి, సరిహద్దుల గుర్తింపు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఏపీఐఐసీ, నెడ్‌క్యాప్ ప్రతినిధులు రెవెన్యూ విభాగంతో సమన్వయం చేసుకుంటూ, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను క్లియర్ చేయాలని స్పష్టం చేశారు. భూముల వినియోగంపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని, పారిశ్రామిక పురోగతికి ఎటువంటి జాప్యం జరగకూడదని జెసి దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

